గుమాస్తా ప్రేమలేఖ

ప్రియమైన సావిత్రీ,

హృదయమంతా నిండిపోయిన నీరూపుతో, తొలివలపుతీరుధురదివ్యాను భూతితో, నా ప్రేమసంతతా నీకు తెలియచేయాలనే ఆకాంక్షతో ఈ పుత్తరం వ్రాస్తున్నాను. అందమైన నీ కళ్లలోని శాంతి ఇప్పటికీ నన్ను మన్మోహితుణ్ణి చేస్తోంది. ముగ్ధమోహనమయిన నీ రూపం నాలోని ప్రత్యేణపుమా గాడ పరశత్వంలో మంచి వేస్తోంది. కళ్ళని సంగీతం విన్నా, చల్లన గాలి వీచినా నువ్వే అందంగా జ్ఞాపకానికి వస్తావు.

పొట్టకోసమని, ఉద్యోగరీత్యా నిన్నువదలి మూడువందలమైళ్ళదాటి ఈ మహాపట్టణం వచ్చాను. నిన్ను వదిలి రావటం అంటే ఎంతో బాధగానేవుంది. అయినా ఏంచేయగలను? నీ గురించి తలచుకుంటూ, నీ రూపం కలపోసుకుంటూ కాలంగడుపుతున్నాను.

ఈ పట్టణం చాల అందమయింది. చుట్టూ ఉన్నతమైన పర్వతాలు అందంగా పరిష్టించి వున్నాయి. వాటి పాదాలను మృదువుగా తాకుతూ, తెల్లటి పాలనురగలు కక్కుతూ నీలి సంద్రం గంభీరంగా వ్యాపించిపోయింది. ఈ ప్రకృతి రాకుణీయకత, ఈ నగరపు సహజసౌందర్యమూటి మాటికీ నిన్ను జ్ఞప్తికి తెస్తోంది. నీవులేని లోటును స్పష్టంగా తేలెత్తి చూపిస్తోంది. సాయంకాలపు బంగారపు నీరెండలో బీచిఒడ్డున ఇసుకలో కూర్చొని ఎదురుగావున్న నీలిని సాగరాన్ని చూస్తుంటే, నుదిలో నీచల్లనిరూపు అందంగా ప్రత్యక్షమవుతోంది. చిక్కటి నీలపు కాంతుల్ని సంతరించుకున్న ఈ మహాసముద్రాన్ని అవలోకిస్తూ, మనమిద్దరం ఒకళ్ళ పక్కన ఒకళ్ళ కూర్చొని కబుర్లు చెప్పుకుంటుంటే ఎంత హాయిగా వుంటుంది? అనుక్షణం నీ చెయవలో నేవుంటూ, నీ కళ్లలో కేదూస్తూ, లోకంలో ఆనందలోకాలను సృష్టించుకుందామని, నీ కౌగిట్లో కరిగిపోదామనిఅనుకునేవాడిని అంతకంటే నాకు జీవితంకూడా ఏముంది?

నీ గురించి సుందరస్వప్నాలు ఎన్ని వూహిస్తున్నానో లెక్కలేదు. జీవితంలో అంతా నువ్వే అయిపోయావు సావిత్రీ! నాని చీటన్నిటి వెనుకా ఒక మహాధ్యేయమైన లక్ష్యం ప్రాంచిస్తున్నది. ఈ గుమాస్తా ఉద్యోగం చేయలేకుండా వున్నాను. ఇది ఒక ఏడకలగాను, పెను భూతంలాగు తయారయి నన్ను వేధిస్తున్నది. అంతరాత్మనూ, సంస్కారాన్ని చంపుకొని, పరుపు మర్యాదలను, మా శాభిమానాలనుమాటుగట్టిదూరంగా విసిరివేస్తేకాని బ్రతుకు సాగించలేని ఉద్యోగం యిది.

ప్రభుత్వ యంత్రాంగంకు నేది విచిత్రమైన జంతువు సావిత్రీ. దానికి కొన్ని కాళ్ళు ముందుకునడుస్తూంటే కొన్ని వెనక్కు నడుస్తుంటాయి. ఈ మాటలు ఎవరన్నారో నాకు బాగా జ్ఞాపకం లేదుగానీ, అదిచక్కటికు చాల యదార్థమైన విషయం. యంత్రాంగంలో ఆ హాయాలకు బట్టి కొన్ని వర్గాలు తయారయ్యాయి. ఈ విషయాన్ని గురించే ఈ మధ్య పండిట్ నెహ్రూ కూడా బాధపడుతూ ఒక ప్రకటన చేశారు. వీటిలో రెండు ప్రధానమైన వర్గాలున్నాయి. ఒకటి నాన్‌గజెటెడ్, రెండు గజెటెడ్. సంఖ్యలో నాన్‌గజెటెడ్ వర్గం హెచ్చు. ఇందులో మొదటి వర్గాన్ని పరిపాలించే వర్గంగా తయారయింది రెండో వర్గం. నాన్‌గజెటెడ్ మీది పరుష్ట హక్కులను ఈ గజెటెడ్ వర్గం దారదత్తం చేసుకొన్నది. ఒక విషయాన్ని నువ్వు నవ్వుగలవో లేవో కాని, ఈ గజెటెడ్ వర్గంలో ప్రధానభాగం, ప్రవర్తించే తీరు చూస్తుంటే, పూర్వకాలంలో ప్రజల్ని పాలించే మహారాజులు కూడా అంతటి అధికారాన్ని, నిరంకుశత్వాన్ని చెలాయించే వారో కాదో చెప్పలేము. ఈ గజెటెడ్ ఆఫీసర్ల కున్నంత గర్వం, దర్పం, అహంకారం వాళ్ళకుకూడా వుండేదో లేదో అనుమానమే.

ఈ మధ్య కొంతకాలం ఎన్క్వయిరీ బ్రాంచులో గుమాస్తాగా పనిచేశాను. టెంపరరీ అండర్ ఎకౌంట్స్ బ్రాంచిలను కింద నియామకం జరిగింది. అంటే ఏ నిమిషంలోనైనా నన్ను ఎలాంటి నోటీసు లేకుండా ఉద్యోగంలోనుండి తీసివేయవచ్చు. అదేమిటి అని అడగటానికి వీలులేదు. మామీదఒక గజెటెడ్ ఆఫీసరు వుండేవాడు. ఆయన తనకింద పనిచేస్తున్న వాళ్ళను ఎంత తిక్కవగా, ఎంత నీచంగా చూడటానికి వీలవుతుందో అంత తిక్కవగానూ, అంత నీచంగానూ చూచేవాడు. ఆయన దృష్టిలో గుమాస్తాలు అనేవాళ్ళు కనీసం మనుషులన్నా కారన్నట్టు ప్రవర్తించేవాడు. తానొక గజెటెడ్ ఆఫీసరునని అనుక్షణం గుర్తుకు తెచ్చుకుంటుంటేవాడు. మామూలుగా మాట్లాడితే తన ఆఫీసరు హోదాకు భంగకరమని ముక్కుతోటి మాట్లాడుతూ వుండేవాడు. అలాంటి మహానుభావుడు ఆయన.

ఆయన క్రింద నేనుపనిచేసినకాలంలో మొత్తం నాలుగు సార్లు సాయంత్రానికి ఇంటికి రావలసిన ఉద్యోగం. కాని అవిధంగా జీవించడం సాధ్యమా? ఈ లోకంలో ఇంతమంది అమ్మాయిలున్నారు. ఎంతో అందమైన వాళ్ళుకూడా వున్నారు. వాళ్ళందరి మీదికిపోని నామనస్సు నీవైనే ఎందుకు నిలిచి వుంది? నిన్నునిశ్చలంగా ఏఅంతఃకరణతోనైతే ప్రేమిస్తున్నానో, ఆ అంతఃకరణే నన్ను అడుగడుగునా ఈ పాడు ఉద్యోగం చేయటానికి అధ్యంతర పెడుతోంది.

ఇలాంటి ఈడుక్కుమాలిన గుమాస్తా ఉద్యోగాలకు జీతాలుచూద్దామంటే గ్రాతోకలే. ఈ వచ్చే జీతాలతో నెల ఎలా గడుస్తుందా అన్నది పెద్ద సమస్య. ఒకటోతేదీన పుచ్చుకున్న జీతాన్ని ఎవడెవడికి ఎంత యిచ్చి గట్టెక్కాలి? ఏ అప్పులవాడికి ఈనెల యివ్వాలి? ఎవడికి ఆపాలి? ఇవే ప్రశ్నలు ఎల్లప్పుడూ ఎదురవుతూ వుంటాయి. మా ఉద్యోగాలకు ఒక సారి గట్టిగా కాఫీ తాగాలన్నా, ఒక సిగరెట్ తాగాలన్నా ఆలోచించాలి. ఒక గుడ్డ కుట్టించుకోవాలన్నా, బజార్లో కనపడ్డ ఒక వస్తువును కొనుక్కోవాలన్నా తర్కించుకోవాలి. ప్రతి విషయంలోనూ ఇది చేయాలా వద్దా అనితర్జనభర్జనపడాలి. ఈప్రభుత్వం క్రింద పని చేస్తున్న గుమాస్తాలలో ఎక్కువ భాగం యువకులం సావిత్రీ. మేమెప్పుడూ కష్టపడి పనిచేయటానికి భయపడం. పని అంటే బద్ధకించం. స్వార్థాలూ, స్వప్రయోజనాలూ ఏమీ వుండవు మాకు. హృదయాల్లో మురికి పేర్చుకొని, కల్మషంతో జీవించటం అలవాటులేదు. నాకు ఈ జీవితంలో నీకంటే ఎక్కువయింది ఏమీ లేదు సావిత్రీ. నువ్వు నా పక్కనవుంటే అదే స్వర్గం నాకు. నీ పెదవుల్లో రూపుదిద్దుకునే మందహాస రేఖలే నా జీవితానికి మహా వెలుగు. ఈ చాలీచాలని జీతాలతో మాబోటి వాళ్లు ఒక అమ్మాయిని ప్రేమించి, ఆ అమ్మాయితో కాపురం చేయటానికి ఒక నాలుగు రూపాయలు పెంచామంటే పెంచామన్నారు. గుమాస్తాలకోసం అరవంగా నాలుగున్నర కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. అంతా తెల్లబోయి చూశాము. ఎంతో కాలంగా ఆశపెట్టుకున్న పేకమిషన్ సిఫారస్సులు అలవికాని ఆశాభంగాన్ని కలిగించాయి. దానిమీద మీకు కనీసం ఇదివరకు యిచ్చే ఇంటి అద్దె అలవెన్సు అన్నా ఇప్పుడు అదనంగా ఇవ్వండన్నాము. ఇంక్రిమెంట్సులో అయిదేళ్ళకొకటికాక, మూడేళ్ళకొకటి చొప్పున వెయిటేజి యివ్వండన్నాము. చూడు సావిత్రీ, ఎంత కనీసంగా, న్యాయంగా అడిగామో? అసలు ప్రభుత్వం మా మాటే వినిపించుకోలేదు. ఈ విషయానికి మొదట ఫిబ్రవరి ఒకటవతేదీన ప్రదర్శనం జరిపాము. ప్రభుత్వానికి చీకు కుట్టినట్లన్నా లేదు. ఆభరుకు మేమంతా విసుగెత్తిపోయాము. ఫిబ్రవరి 27 వ తేదీన పని నిలుపుదల చేశాము. మూడు ఉమ్మడిగా సెలవు పెట్టాము. ప్రభుత్వము సెలవు నిరాకరిస్తానన్నది. మా సర్వీసు బ్రేకు అయిపోతుందని బెదిరించింది. అయినా ధైర్యంగా సెలవుపెట్టి పని మానివేశాము. రాష్ట్రమంతటా విజయవంతంగా మా నిరసన ప్రభుత్వానికి తెలియజేశాము. మా ఐక్యతలోని చేవనూ, మా ఉమ్మడి శక్తిలోని రుచినీ ప్రభుత్వానికి చవిచూపెట్టాము. ప్రభుత్వం రుచి చూచింది. మా నిర్ణయం ప్రభుత్వానికికారం మింగినట్లయింది మా ఐక్యత చేదుమాత్ర అయింది. ప్రభుత్వానికి గంగవెర్రులెత్తాయి. దేశం సర్వనాశనమవుతుందని ముఖ్యమంత్రి గర్జించాడు. మిగతా రాజకీయ నాయకులు, మంత్రులు తలూకరకంగా మాట్లాడటం ప్రారంభించారు. అసలు వాళ్ళ దృష్టికి గుమాస్తాలు మానవమాత్రులుగా కనపించటంలేదు. ప్రజలకు సాయకత్వం వహిస్తున్నామనుకుంటున్న వాళ్లూ, జాతికి రూపురేఖలు దిద్దబడినవాళ్లూ, ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నంత మాత్రాన భువికధినాథులం మేమే అని బాధ్యతారహితంగా మాట్లాడుతూవుంటే, మానవత్వం కోసం, బలవతోసం పాకులాడే మనం చేయగలిగిందేముంది? వాళ్ల దృష్టిలో ప్రభుత్వం భర్తట! ప్రభుత్వోద్యోగులు భార్యలట! కనీసపు సభ్యతను కూడా పాటించలేని మొరటు ఉపమానాలు. ఇంతకంటే మంచిని దొరకలేదు కాబోలు! భర్తయందు భార్య భయభక్తులు కలిగి, వినయ విధేయతలు కలిగి సంచరించడంలేదట. మన రాజకీయ నాయకులకు గుమాస్తాలంటే ఎంత గౌరవమో చూశావా సావిత్రీ? మనిద్దరం భార్యాభర్తలుగా ఒకరియందు గౌరవంతో, ప్రేమానురాగాలతో సమానంగా జీవించలేమా? అలా జీవించడం మన ధర్మంకాదా? మరి ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగులు జీవించాల్సింది ఆ విధంగాకాదా? ఈ మధ్య కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. అందులో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కుద్దూసుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వోద్యోగులు 'క్విట్ కర్నూల్' జరపటంవల్ల ప్రజాభిమానాన్ని పోగొట్టుకున్నారన్నారు. ఎంత హాస్యాస్పదంగావుందో ఈ విషయం చూశావా సావిత్రీ? కాంగ్రెసు నాయకుల దృష్టిలో ప్రజలంటే ఏమిటో అర్థమయిందా? ఒక్క చిన్న విషయంచూడు! మా ప్రభుత్వోద్యోగులం మాడులక్షలుకుంది వున్నాము. మేకుంతా వోటర్లము. ఇక మన యిళ్ళల్లో ఒక్కొక్కరికి సరాసరి రెండు వోట్లన్నా అవసరంగా వుంటాయా? అంటే ఇంకో ఆరు లక్షల వోట్లు మనకున్నాయి. అవి కాకఇంతమంది ప్రజల్లో ఒక్కొక్క ప్రభుత్వోద్యోగి తనంటే గౌరవంగా సానుభూతిచూపే వ్యక్తిని ఒక్కొక్కరినన్నా సిద్ధం చేసుకోగలడు. అంటే అవో మూడు లక్షల వోట్లు. మొత్తం పన్నెండు లక్షల వోట్లు మావి. ఈ పన్నెండు లక్షల వోట్లకు తోడు, ఆంధ్రలోని కార్మిక వర్గాలన్నీ మాకు సహాయంగా నిలిచాయి. అందుకు నిదర్శనంగా వారు అన్నిచోట్లా మాకు బలంగా సానుభూతి ప్రదర్శనాలు జరిపారు. వీనికితోడు ఆంధ్రదేశంలోని మధ్య తరగతి ప్రజానీకం మాపై ఎంతో సానుభూతిగా వుంది. మధ్య తరగతి ప్రజలను మిరహాయించి, కార్మిక వర్గాలను మినహాయించి, ప్రభుత్వంలో పనిచేసే ప్రభుత్వోద్యోగులను మినహాయించి, ఆంధ్రదేశంలో ఇంకా ఏ ప్రజలున్నారు? ఎవరి దగ్గర మేము అభిమానాన్ని పోగొట్టుకున్నాము? ఆంధ్రలో ఈనాడు కాంగ్రెసు అధికారంలో వున్నది. యాభై లక్షల వోట్లమీదమావి పన్నెండులక్షలవోట్లు, అంటే ప్రభుత్వంలో నాలుగో వంతు మాది. తమవాతి ఆయనే ఇంకా మాట్లాడుతూ, "జిల్లాలో చాలామంది ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారి పరిపాలన పోతుందని హాస్యాస్పదంగా ప్రచారం చేస్తున్నారు. రాజకీయవాదులేగాక ప్రభుత్వోద్యోగులు కూడా యిలా మాట్లాడం రాజ్యాంగానికి వ్యతిరేకం. అందరికీ వాక్ స్వాతంత్ర్యం వున్నదని మితిమీరి మాట్లాడటం శ్రేయస్కరంగాదు. శ్రీ సంజీవరెడ్డిగారికి ప్రజాబలమేగాక దైవబలంకూడా వున్నదని గ్రహించాలి!" మొగుడు కొట్టినందుకుగాదు తోడికోడలు దెప్పినందుకు. ప్రజలు అనుకుంటున్నందుకుగాదు, ప్రభుత్వోద్యోగులుకూడా అంటున్నారని బాధపడుతున్నారు. అసలు ఈ వైవాహ్యాల వల్ల రాష్ట్రీయ రాజకీయ పరిస్థితి, ప్రజాభిప్రాయం ఎంత సున్నితంగా బయటపడుతున్నదో గమనించావా? జిల్లాలో ప్రజలు సంజీవరెడ్డి పరిపాలన పోతుందని హాస్యాస్పదంగా ప్రచారం చేస్తున్నారట! వాళ్ళవరకు వాళ్ళు పోతుందని హాస్యాస్పదంగా ప్రచారం చేస్తున్నారట! వాళ్ళవరకు వాళ్ళు అనుకోవడమనకుయిన ప్రయత్నాలన్నీ చేయకపోతే ఏ ప్రభుత్వమూ ఎక్కువకాలం నిలవలేదు. అందుకు విచారించి బాధపడి ప్రయోజనంలేదు సావిత్రీ.

ప్రభుత్వానికీ, ప్రభుత్వోద్యోగులకూ ఎలాంటి సంబంధాలున్నాయో ఇప్పటికైనా నీకు తెలిసివుంటుంది. ఇంకా ఈ విషయాలను గురించి ఏం రాసేది? ప్రేమతోటి, పన్నెండు లక్షల వోట్లతోటి అడుగడుగునా నిండిపోవలసిన పుత్తరం అర్థంలేని గుమాస్తా సమస్యలతో నిండి నీమనసు చికాకు పరచి వుంటుంది సావిత్రీ. ఆభరున చిన్న విషయం. నువ్వు రోజూ రెండు జడలు వేసుకుంటున్నావా? ఇవ్వాళెందుకో నీ ఎడమ కణతమీద పుట్టుమచ్చ జ్ఞాపకం వచ్చింది అదికూడా ఎంతో అందంగా వుంది సావిత్రీ? ఉత్తరం త్వరలోనే వ్రాస్తావుకదూ!

ఇట్లు,
నీ ప్రేమాస్పదుడు.

"జయభేరి"

శారదా ఫిలిమ్స్ "జయభేరి" ఏప్రియల్‌లో విడుదల చేయడానికి ఏర్పాట్లన్నీ జరుగుతున్నై.

అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, శాంతికుమారి, సూర్యకాంతం, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, నాగయ్య, రమణారెడ్డి, కుటుంబరావు, ముక్కామల, పేకేటి, మద్దాలి నటించిన యీ చిత్రాన్ని శ్రీ పి. పుల్లయ్య డైరెక్ట్ చేశారు.

రచన: ఆత్రేయ, కెమేరా: పి. యల్. రాయ్; సంగీతం: పెండ్యాల, నృత్యం: వెంపటి.

స్టుడియో: వాహిని, విజయ.

డిస్ట్రిబ్యూటర్స్: నవయుగఫిలింస్.

నవశక్తివారి "మాయింటి మహలక్ష్మి" చిత్రంలో నూతన నటుడు హరనాథ్, గిరిజ

ప్రజా జీవితాన్ని తీర్చి దిద్దిన పగటి వేషాలు

రచయిత

ఒకనాడు భారతదేశంలో సామంత రాజులు, స్వతంత్ర రాజుల పరిపాలనలోనూ, హిందూ మహమ్మదీయరాజుల పరిపాలనలోనూ, చిత్రవిచిత్ర వేషాలు వ్యాప్తిలోకి వచ్చాయని ప్రతీతి. మారు వేషాలలో వర్తమానాలను జేరవేయడం, గూఢచారులుగా మారు వేషాలు ధరించడం, కోటల్లో దొరబడి దాజులను వంచించడం, రత్నాలు, పచ్చలు, కెంపులు, అమ్మే వ్యాపారులుగాను, ఖరీదైన రాణులు ధరించే చీరల వర్తకులుగాను, గాజులశెట్టి వేషాలతోనూ చిత్రవిచిత్రమైన వేషాలతో కోట్లల్లో దొరబడి ఒక రాజు మరొకరాజును వంచించడం, కోటలోని గుట్టు మట్టులూ బలహీనతలూ తెలుసుకుని యుద్ధం ప్రకటించడం మొదలైనవి జరుగుతూ వుండేది. ఈ విధంగా బయలు దేరినవే మన చిత్రవిచిత్ర వేషాలు.

నాటకం, సినిమా, రేడియో అభివృద్ధి పొందిన ఈ నాటి దశవుంచి కొంచెం వెనక్కు వెళ్లి ఆలోచిస్తే మనకు జానపద కళారూపాలతోపాటు కనబడేవి పగటివేషాలే.

ముఖ్యంగా పగటివేషాల్లో మనం గమనించాల్సిన విషయమేమంటే వారి వేషధారణేకాక వారిపాత్రలద్వారా సంఘంలో వుండే మూఢనమ్మకాలనూ, దురాచారాలనూ, హాస్యధోరణిలోపెట్టి ప్రజలను విజ్ఞానపరుస్తూ వుండేవారు. అంటే ప్రజలను దోపిడి చేయడం ఈనాటికంటే ఆనాడు ఎక్కువ. ముఖ్యంగాగ్రామాల్లో పెత్తందారులూ, కరణాలూ, మున్సిఫ్‌లూ, వర్తకులూ, లంచగొండి వుద్యోగులూ, వ్యాపారస్తులూ మొదలయినవారంతా పాడు పగటివేషధారులే. గ్రామంలో అందరూ ఈ వేషాలు వేయగల సమర్థులుగా వుండేవారు. దాదాపు 50 లేక 60 రకాల వివిధ చిత్రవిచిత్రవేషాలను ధరించేవారు. పగటివేషాలన్నీ నిత్య జీవితంలో వుండేవి కొన్నీ, మరికొన్ని పౌరాణిక వేషాలూ, కల్పనా వేషాలూ, కొన్ని హాస్యరసంతో కూడుకున్నవీ, మొత్తంమీద సంఘంలో వుండే అన్ని జాతీయ పాత్రలూ వీరి వేషాల్లో మూర్తీభవించి వుండేవి. వేషం వూరికే ధరించడంకాక నమ్మించే వారు. గొర్రెలకాపే గొల్లలుపాత్రలు ధరించి సందర్భాలు చెపితే అక్షరాలా గొర్రెల కాపరులను గుర్తుకు తెచ్చేవారు. వేషం వెయ్యవచ్చునుగాని దానిని నమ్మించడం ఎలా? అదే గడ్డిపాటి పగటివేషధారుల్లో వున్న ప్రత్యేకత. తెలుగుదేశంలో ఎన్ని వర్గాలూ, కులాలూ, జాతులూవున్నాయో అయా జాతులకు సంబంధించిన అన్ని భాషలనూ ఆకళింపు చేసుకుని వారు ధరించే ప్రతిపాత్రకూ సాహిత్యాన్ని కల్పించి స్వంతం చేసుకునేవారు. అన్ని మనస్తత్వాలనూ, ఆటనూ, పాటనూ, మాటనూ పుచ్చారణనూ, వేషధారణనూ, ఒంపులూ, వయ్యారాలనూ, విధిగా ఒక విధ్యగా అభ్యసించేవారు. అందువల్లనే వారు పగటివేషాల్లో ప్రభ్యాతి వహించారు. పగటివేషధారులు అంటే గడ్డిపాటివారేనని, ఆ ప్రతిభకు వారే అర్హులని మనకు తెలిపోతుంది.

కూచిపూడి పగటి వేషధారులు

కూచిపూడి కళాకారులు వీధిభాగవతాలలో ఎంతటి ప్రసిద్ధులో పగటివేషాలలో కూడా అంతటి ప్రసిద్ధులే. కూచిపూడివారు ప్రారంభం నుంచీ ఈ పగటి వేషాలను ధరించలేదు. వారి వీధిభాగవతాలను, యక్షగానాలకూ కొంత ప్రచారం తగ్గినతరువాత భాగవతులలో చిలికలువచ్చి ఎవరికివారైనా ఏదో రకంగా వుదరపోషణార్థం ఈ చిత్రవేషాలను ప్రారంభించారు.

ఆనాడు కొన్ని యక్షగానాల్లోనూ, వీధిభాగవతాల ప్రదర్శనాల్లోనూ, మధ్యమధ్య వచ్చే ఆ కొద్ది విరామ సమయాల్లో ప్రేక్షకుల వినోదం కొరకు పంతుల వేషం - పశాను వేషం - రెడ్డి వేషం - త్రాగుబోతు వేషం మొదలైన వాటిని ప్రదర్శించేవారు. వాటినే పగటిపూట అంటే ప్రదర్శనం తెల్లవార్లూ జరిగినతరువాత ఆట ముగించి అదేవేషాలతో ఇంటింటికీ యాచనకు బయలుదేరేవారు. వెంటనే బయలుదేరడానికి కారణంకూడా లేకపోలేదు. తెల్లవార్లూ ప్రదర్శనం చూచిన ప్రేక్షకులు ముగ్ధులై ఆ ఆనందంలో వారుండగానే, వారినుంచి ఎక్కువ ప్రతిఫలాన్ని రాబట్టేవారు. అలా ప్రారంభింపబడిన పగటివేషాలే, కళాఖండాలుగా ప్రచారంపొందాయి.

వీరుకూడా అనేక వేషాలు ధరించేవారు. కోటకెళ్లి పాత్రధరిస్తే వైశ్యులయొక్క భావ, యాస, మాట తీరు, జాంగురుగొంతు, వ్యాపార చక్కదనం, అతి లౌకికమైన నటనను అచ్చుగుద్దినట్లు ఒప్పించేవారు.

అలాగే బట్టలవర్తకుల వేషంలోనూ, నొల్లసుద్దులు చెప్పడంలోనూ, ప్రతివారినీ మాయుడుతూ త్రాజువేషంలోనూ, ఖురాన్ చదువుతూ, పాడిపంటల్ సల్గుండాలి అల్లాకనాం అంటూ ఫకీర్ల వేషంలో, అంబల్లు జగదాంబపల్కు మా యమ్మా పల్కు, కనకదుర్గమ్మా పల్కు కంచి కామాక్షి పల్కు అంటూ బుడబుక్కల వేషంలోనూ, ఆయా పాత్రలన్నీ ధరించి, ఆయా వేషాలకు కావలసిన అన్ని రకాల సాహిత్యాన్ని ఆకళింపుచేసుకుని మాండలిక పదాలను జీర్ణంచేసుకుని వేషాలను సజీవంగా ప్రదర్శించేవారు.

కూచిపూడిలో పగటి వేషధారులలో బహుప్రసిద్ధులు అండేవారు.

చింతా చలయ్య — వేదాంతం లక్ష్మీనారాయణ — తాడేపల్లి వేరయ్య శాస్త్రి — హేమాద్రి వెంకటేశ్వర్లు — వేదాంతం నరసింహం — ఏలేశ్వరపున్నయ్యశాస్త్రి వీరంతాబహుప్రసిద్ధులైనవారు.

కూచిపూడివారిలో కొంతమంది ఈ క్రింద పుస్తకాలు రచించినవారు ఆయా పాత్రల్లో అగ్రశ్రేణికి చెందినవారు.

పసుమర్తి శేషయ్యగారు: ఈయన వైరాగి వేషం - ఫకీరు వేషం - సోమయాజులు - సోమిదేవమ్మ వేషాలను కడు రమ్యంగా ప్రదర్శించేవారు.

చింతా ప్రకాశకర్మ - చింతా బాలకృష్ణశాస్త్రి: వైష్ణవులు, పాతానులు, చెంచులవేషాలను బాగా ధరించేవారు.

కుమారాలి సత్యనారాయణగారు: రాయం వేషంలో సమర్థులు.

వేదాంతం పిల్లిభాగవతుల శర్మగారు: శారద, అర్థనారీశ్వరుడి వేషంలో ప్రసిద్ధులు. ఇంకా వేదాంతం ఘంటయ్య, వేదాంతం సత్యనారాయణలలో కూడా అంతటి ప్రసిద్ధులే.

మొదలైనవారుకూడ పైలోకానికి చెందినవారే.

ఈనాటికీ పగటివేషాలను ప్రదర్శించే కళాకారులు ఏలేశ్వరపు శివరామశాస్త్రి, చింతా సూర్యప్రకాశరావు. పసుమర్తి అంజయ్య, అంజయ్య కుమారుడు వెంకటేశ్వర్లు, ఏలేశ్వరపు అంజయ్య, భాగవతుల కుటుంబరావుశాస్త్రి జోస్యుల దుర్గయ్య మొదలైనవారు.

ప్రదర్శనాలన్నీ అయిన తర్వాత చివరిరోజున నారద రామాయణం కథగానెత్తి పారితోషికముల కొరకు ఇంటింటికీ తిరుగుతూ కూచిపూడి ప్రజల్ని ఈ విధంగా పాగిడేవారు.

హరం - త్రిపురాసుర సంహారం - ఈ నర్తకులాడే చేరం - మా వూరికే బహుదూరం - మేమున్నది కృష్ణాతీరం - మాది కూచిపూడి అగ్రహారం - మేము కులమున బ్రాహ్మణవారం - తరుమెడలో చంద్రహారం - ఆహారమిస్తే మీ భారం - దాశరథీ కరుణానిధీ - అంటూ అతి లౌకికంగా ఇంటి యజమానినివూపరబెట్టి కానుకలులాగేవారు.

ప్రచారం పొందిన పగటి వేషాలు

వైరాగుల వేషములు, ఫకీరువేషం, బుడబుక్కల వేషం, సోమయాజులు, సోమిదేవమ్మ, శారదవేషం, అర్థనారీశ్వరుడు, జంగమదేవర, వైష్ణవవేషాలు, పాతానివేషం, పంతులువేషం, కరణం వేషం, సోడె, కోరుటివేషం, తితంతువు, మాదిగవేషం, తహశీల్దారు, శక్తివేషం, భేతాళుడు, దేవతపెట్టె, భోగం మేళం, పాములవాడు, ఎరుకలవేషం, దొమ్మరవేషం, కోయవేషం, కాశీప్రయాణం, కాశీకావళ్ళు, కావాలమ్మ, పడుచు పెండ్లాం ముసలివాడు, గయ్యాళిపెళ్ళాం, పిట్టలదొర, రివిన్యూ ఇన్స్పెక్టర్, అత్తాకోడళ్ళ సంవాదం, రాధాకృష్ణ సంవాదం, బ్రహ్మంగారితత్వాలు, లంబాడివడుచు, గొల్లభామ, దాసరివేషం, కుందులవేషం, రెడ్డివేషం, చాదివమ్మ వేషం, గంటిభాగవతులు, జేగంటభాగవతులు, జంతిరుపెట్టె, హరిదాసులు, చిట్టిగంతులు, భట్రాజువేషం, దివానువేషం, లింగబలిజివేషం, సింగి — సింగడు, సోడిగాడు, అవధాని, బట్టలఅమ్మకం, పొండిబండవాళ్ళు.

సున్నపు వీరయ్యగారి పగటి వేషాలు

పగటి వేషధారుల్లో బహుముఖ ప్రజ్ఞావంతుడు శ్రీ॥ సున్నపు వీరయ్యగారు. పశ్చిమ గోదావరిజిల్లా అప్పారావుపాలెం వీరి జన్మ స్థానం. ఇంటిపేరు సున్నంవారు. విశ్వబ్రాహ్మణ కులానికి చెందినవారు. ఆజానుబాహువు. నిండైన విగ్రహం. కొంచెం స్థూలకాయుడు. పెద్ద జరీ అంచు తెల్లనిలచొక్కా ధరించేవారు. బొడ్డుమీసం, నల్లని లాంగోటు: తెల్లని పంచెట్టి, చేతికి బంగారు కంకణాలూ, కాలికి పెద్ద అందె ధరించి కిర్రు చెప్పులతో చేతికర్రతో బయలుదేరితే చూచేవారికి అమిత గంభీరంగా కనుపించేవారు. అలాంటి నిండైన విగ్రహం ఆంధ్రదేశంలో పగటి వేషధారుల్లో ఎవ్వరికీ లేనటంలో అతిశయోక్తిలేదు.

వీరయ్యగారు పగటి వేషాలు ధరించి ఆంధ్రదేశ మంతటా పర్యటించి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. వీరయ్యగారి ప్రజ్ఞా ప్రభావాలు - ఆ నాటి ఆంధ్రదేశానికి పరిచితమే.

సున్నపు వీరయ్యగారు వారి బృందం ద్వారా తెలుగు దేశపు నాలుగు చెరగులా ప్రదర్శనాలిచ్చి ఎంతో మంది మిందార్లనూ, శ్రీమంతులనూ వారి పగటి వేషాలద్వారా మెప్పించి అనేక బహుమానాలనూ, సువర్ణముద్రా కంకణాలనూ పొంది వేనోళ్ల పొగడబడ్డారు.

వారిబృందం పగటివేషాలంటే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలందరూ గుంపులు గుంపులుగా వచ్చేవారు. కూచిపూడి పగటివేషధారులు సాత్విక ప్రధానాలైన వేషాలు ధరిస్తే, వీరయ్యగారు సత్వగుణప్రధానమైనవీ, తామస గుణ ప్రధానమైనవీ రకరకాలవి ప్రదర్శించేవారు. తామసగుణానికి చెందినవే వారి శక్తివేషమూ, భేతాళుని వేషమూ.

శక్తి వేషం

వీరయ్యగారి బృందం ప్రదర్శించే

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

ఎలా మోసంచేస్తూ వుండేవారో, వీరి వేషధారణద్వారా తగిన సాహిత్యంతో ఎవ్వరికీ నొప్పితెలకుండా హాస్యధోరణిలో గుట్టును బట్టబయలు చేసేవారు.

ఎన్నో సంవత్సరాలనుంచి మన జానపద కళారూపాలు ఎలా ప్రచారంలో వున్నాయో, అలాగే ఈ పగటివేషాలు కూడ 18వశతాబ్దంనాటికే ప్రచారంలో వున్నట్టు పాలెళ్ళకి ప్రోకునాదుడు వ్రాసిన పండితారాధ్య చరిత్ర వల్ల తెలుస్తోంది.

విజయనగర చక్రవర్తుల్ని బహమనీ సుల్తానులు మారుపేషాలద్వారా జయించినట్లు ఈ క్రింది కథనుబట్టి తెలుస్తోంది.

ఫెరిష్టా కథనం

ఫెరిష్టా అనే మహమ్మదీయ చరిత్రకారుడు విజయనగర రాజుల యొక్క నాటకకళా ప్రాముఖ్యాన్ని గూర్చి, రాజకీయమైన ఒక అపూర్వ సంఘటనను గురించి గ్రంథస్థం చేశాడు.

విజయనగర రాజులకూ బహమనీ సుల్తానులకూ, తీవ్ర యుద్ధాలు జరుగుతూ వుండేవి. విజయనగర రాజులకు కళేలపట్లగల శాంక్షను, ఆసరా తీసుకుని చక్కని వుపాయం ఆలోచించారు. విజయనగరం వారి నాటకాల్లో నటించే వేళ్యల్ని లోబరచుకుని ఆ వేషాలు తామే ధరించి, కోటలో ప్రవేశించారు. నాటక ప్రదర్శనం ప్రారంభించారు. చక్రవర్తి కుటుంబకుంతా ఆసీనులయ్యారు. ఆనాటక ప్రదర్శనంలో కత్తి యుద్ధం కూడా వుంది. తరుణం వచ్చిన వెంటనే ఈ వేషధారు అందరూ బూటకపు నటనకు స్వస్తి చెప్పి ప్రత్యక్ష హత్యాకాండకు పూనుకుని ప్రేక్షకులంగా ఆనందిస్తున్న రాజకుటుంబాన్ని వధించి కోటను వశపరచుకున్నారు.

అంతేగాక కళింగ గంగరాజు పగటి వేషాల వారి సహాయంలో శత్రువులను జయించాడనే కథ కూడా వుంది.

అలాగే మన ప్రతాపరుద్రీయం నాటకంలో పిచ్చియుగంధరుడుగా నటించి 'ఢిల్లీ' సుల్తాన్ పట్టుకపోతాన్ అంటూ ఢిల్లీ సుల్తానులను జయించింది పగటివేషాలతోనే.

ఇలా ఎన్ని వుదాహరణలైనా మన చరిత్రలనుంచి చూడవచ్చును. కాని పగటివేషాల చరిత్ర మాత్రం మనకు సరిగా లభించడంలేదు. కాని రెండు మూడు వందల సంవత్సరాల క్రితం మైసూరు ప్రాంతం